# నిర్మాణాత్మక మూల్యాంకనం – II

మార్కులు : 20

10 వ తరగతి – తెలుగు

సమయం : 1 గంట

జెడ్.పి.హెచ్.ఎస్,ఎస్.అన్నవరం.

I అవగాహన – ప్రతిస్పందన 4 మా.

అ కింది పద్యాన్ని చదివి ప్రతిపదార్థాన్ని రాయండి.

నీరము తప్తలోహమున నిల్చియనామకమై నశించు నా
నీరము ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చు నా
నీరమె శుక్తిలోఁ బడి మణిత్వము గాంచు సమంచిత ప్రభన్
పౌరుష వృత్తులిట్లధము మధ్యము నుత్తము గొల్చు వారికిన్.

II వ్యక్తీకరణ – సృజనాత్మకత 8 మా.

అ లఘు రూప ప్రశ్నలు 2×2 = 4

1. "వివేక హీనుడైన ప్రభువును సేవించుట కంటె వనవాస ముత్తమం" – దీని ఔచిత్యాన్ని గురించి రాయండి.
2. ధర్మవర్తనులను నిందించుట వలన ప్రయోజనం లేదు అనే విషయాన్ని సోదాహరణంగా రాయండి.

ఆ. వ్యాసరూప ప్రశ్న 1×4 = 4

1. మంథరుని మాటలను మీరు సమర్థిస్తారా? ఎందుకు?

III భాషాంశాలు (బహుళైచ్ఛిక ప్రశ్నలు) 8×1 = 8 మా॥

1. మిత్రుల మర్మము తెలుపరాదు. గీతగీసిన పదానికి అర్థం గుర్తించండి. ( )
   అ) యంత్రం ఆ) రహస్యం ఇ) కీర్తి ఈ) గుణం
2. శాస్త్రము ను అతిక్రమిస్తే ఎవరికైన శిక్ష తప్పదు – గీత గీసిన పదానికి వికృతిని గుర్తించండి. ( )
   అ) శాసనం ఆ) రూలు ఇ) మర్యాద ఈ) చట్టము
3. పున్నామ నరకం నుండి రక్షించే వాడు – వ్యుత్పత్త్యర్థ పదం గుర్తించండి. ( )
   అ) కుమారుడు ఆ) తనూజుడు ఇ) పుత్రుడు ఈ) సుతుడు.
4. కాకి పయోనిధి లో రెట్ట వేస్తే ఏమవుతుంది? – గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి. ( )
   అ) కడలి, సాగరం ఆ) కొలను, సరస్సు ఇ) నది, తటాకము ఈ) చెరువు, మడుగు.
5. 'ముత్తెపు సరులు' – సంధిని విడదీయండి. ( )
   అ) ముత్తెం+ సరులు ఆ) ముత్తెం+ చరులు ఇ) ముత్తెము + సరులు ఈ) ముత్తెపు+ సరులు
6. సంభావన పూర్వపద కర్మధారయానికి ఉదాహరణం ఏది? ( )
   అ) పదాబ్జములు ఆ) చంపకవతి పట్టణం ఇ) మామిడిగున్న ఈ) మృదు మధురం.
7. తనదేశంబు స్వభాష నైజ మతమున్ అస్మత్సదాచారముల్ – ఇది ఏ పద్య పాదము? ( )
   అ) మత్తేభం ఆ) శార్దూలం ఇ) చంపకమాల ఈ) ఉత్పలమాల
8. నీ కరుణా కటాక్ష వీక్షణములకై ఎదురు చూస్తున్నాము – ఇందు గల అలంకార మేది? ( )
   అ) ఛేకాను ప్రాస ఆ) యమకం ఇ) అర్థాంతరన్యాస ఈ) వృత్త్యానుప్రాస

Scanned by CamScanner